విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర-చల్లపల్లి : కార్పొరేట్‌కు ధీటుగా తమ ప్రతిభతో ప్రభుత్వ పాఠశాలలకు బ్రాండ్ ఇమేజ్ ను కొనసాగిస్తున్న నిరుపేద విద్యార్థులు నేటి విద్యార్థి లోకానికి స్ఫూర్తిదాయకులని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీలో సీట్లు సంపాదించిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు చల్లపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సదన్ నందు అసోసియేషన్ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో లక్షలాదిగా ఫీజులు చెల్లించి కూడా సాధించలేని అద్భుతమైన ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలో చదివి సాధించిన గ్రామీణ ఆణిముత్యాలు ప్రభుత్వ పాఠశాలలకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్ లు అని కొనియాడారు. ఘంటసాల మండల మరియు చల్లపల్లి మండలాలకు చెందిన పదవ తరగతి టాపర్ లు షేక్ జాస్మిన్, తెనాలి జెస్సికా లు నేటి తరం విద్యార్థులకు స్ఫూర్తిదాయకులని అన్నారు. విద్యార్థులందరూ చిన్నప్పటినుండి స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని సరైన ప్రణాళికలతో విద్యను అభ్యసించాలని తెలిపారు. తమ ప్రతిభతో చదువుతున్న విద్యాసంస్థలలో సెలబ్రిటీలుగా గుర్తింపు పొందాలని పేర్కొన్నారు. తొలుత ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు వేణుగోపాలరావు, మండల అధ్యక్షులు మద్దాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌లపై చర్యలు సాధ్యమేనా?

- స్వచ్ఛంధ సంస్థల ముసుగులో నీటి దోపిడి
- ప్రజాప్రతినిధుల సహకారంలోనే వ్యాపారం
- నాణ్యతా ప్రమాణాలు పాటించరూ..
- ల్యాబ్‌లుండవు...టెక్నీషియన్‌లు ఉండరు
- ముడుపుల మత్తులో పర్యవేక్షణ అధికారులు

విశాలాంధ్ర- గుడివాడ : శుభకార్యాలు, సభలు, సమావేశాలు, వివిధ రకాల కార్యక్రమాలు ఏది జరిగినా లక్షలాది రూపాయిలు వెచ్చించి మినరల్ వాటర్‌నే వినియోగిస్తున్నారు.

అనుమతులు లేని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు పట్టణ ప్రాంతాల్లో రోజురోజుకు పెరుగుతున్నాయి. రోజుకు లక్షలాది రూపాయిల వ్యాపారం చేస్తున్నారు. ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేసే యజమానులకు నీటి వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా ఉంది. గుడివాడ మునిసిపాలిటీ పరిధిలో 57 వరకు ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. వీటిలో ఒక్కదానికి మాత్రమే ఐఎస్ఐ గుర్తింపు ఉండగా మిగిలిన వాటికి కనీసం అనుమతులు లేవు, విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లతో ఆయా ప్రాంతాలలో భూగర్భ నీటిమట్టాలు పడిపోతునాయి.

స్వచ్ఛంధ సంస్థల ముసుగులో నీటి దోపిడీ

గుడివాడలో స్వచ్ఛంధ సంస్థలకు కొదవలేదు. వీటి ముసుగులో కొన్ని స్వచ్ఛంద సంస్థలు నీటి వ్యాపారాన్ని ప్రారంభించాయి. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్నామంటూ క్యాన్‌కు ఒక రేటుగా నిర్ణయించి వసూలు చేస్తున్నాయి. పట్టణంతోపాటు శివారు ప్రాంతాల నుంచి వేలాదిమంది ఈ ప్లాంట్ల నుంచి నీటిని కొనుగోలు చేస్తున్నారు. వినియోగదారుల కోసం ప్లాంట్ల నిర్వాహకులు ఇంటింటికి నీటి సరఫరా కూడా చేస్తున్నారు. కొన్ని ప్లాంట్లలో వాడుతున్న నీరు అడపాదడపా చప్పగా ఉంటున్నా ప్రజలు ఖాతరు చేయడం లేదు. ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన వెంటనే ఆర్వో ప్లాంట్ యజమానులు పర్యవేక్షణాధికారులను ప్రసన్నం చేసుకుని తమ వ్యాపారానికి డోకాలేకుండా చూసుకుంటున్నారు.

పర్యవేక్షణ కరువు

పర్యవేక్షించాల్సిన గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్, తూనికలు, కొలతల శాఖ, పౌరసరఫరాశాఖ, రెవెన్యూ, స్థానిక సంస్థల అధికారుల అండదండలతో పుష్కలంగా ఉండటంతో నీటి వ్యాపారం నిరాటంకంగా కొనసాగుతోంది. ప్రభుత్వానికి ఐఎస్ఐ రూపేణ రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. ప్రభుత్వం గుర్తింపు లేని ఆర్‌వో ప్లాంట్‌లను తనిఖీ చేసే అధికారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం)కు అప్పగించింది. ఈ శాఖ అధికారులు తనిఖీల వ్యవహారంలో ఉదాసీనత చూపడంతో నీటి వ్యాపారం ఇష్టానుసారంగా జరుగుతోంది.

ప్లాంట్‌ల పెరుగుదల మునిసిపాలిటీది ప్రధాన పాత్ర

పట్టణంలో ఉన్న పురాతన తాగునీటి పైపులైన్‌లు నిత్యం లీకేజిలు చోటు చేసుకుంటుండటం, వాటి మరమ్మతులను సకాలంలో చేపట్టకపోవడంతో పంపుల ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతోంది. కలుషిత నీరు తాగి అనారోగ్యం పాలవ్వడం ఇష్టంలేని మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు ఆర్‌వో ప్లాంట్‌లు సరఫరా చేస్తున్న నీటిని వాడుకుంటున్నారు. మునిసిపల్ పంపుల ద్వారా వచ్చే నీరు వాసన వస్తుండం వలనే తాము ప్రత్యామ్నయ మార్గాల వైపు వెళ్ళుతున్నట్లు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

ఉత్తర్వులు కాగితాలకే పరిమితం...

ప్రజారోగ్యానికి ముప్పులేకుండా జిఎస్ఐ, ఐఎస్ఐ ధృవీకరణ పత్రాలు లేని ఆర్వో ప్లాంట్లను మూసివేయాలని గతంలో కృష్ణాజిల్లా కలెక్టర్ ఆర్‌సీ ఏ1/567 /03 ప్రకారం 2006లో ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమాణాలు పాటించని ప్లాంట్‌లపై ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్ట్రేషన్ యాక్టు 1954 ప్రకారం కేసు నమోదు చేయాలి. ప్రజారోగ్యానికి హాని కలుగుతున్నందున సెక్షన్ 133 సిఆర్‌పిసి కింద క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. చట్టాలు, ఆదేశాలు, ఉత్తర్వులు ఇవన్ని కాగితాలకే పరిమితమయ్యాయే తప్ప అమలుకు నోచుకోలేదు. గతంలోను జిల్లా అధికారుల ఉత్తర్వులతో ప్లాంట్లను మూసివేసిన కోర్టును ఆశ్రయించి తిరిగి వాటిని తెరిపించుకున్నారు. నేటికి కోర్టు వాయిదాలకు తిరుగుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

ప్లాంట్‌ల సామర్థ్యం పెరిగితే...

ప్లాంటు సామర్థ్యం 30 హెచ్.పి దాటితే మునిసిపాలిటీ, పరిశ్రమలశాఖ, విద్యుత్, భూగర్భగనుల శాఖ అనుమతి తప్పకుండా ఉండాలి. నీటిని మూడు దశలలో శుద్ధి చేయాలి. తొలుతగా క్లోరినేషన్ ఆపై శాండ్ ఫిల్టర్లతో వడగట్టాలి. కార్బన్ ఫిల్టర్లలో 25 మైక్రాన్‌కంటే సూక్ష్మస్థాయి ఫిల్టర్‌లోకి నీటిని వదిలి మరో కంపార్ట్‌లోకి పంపించాలి. ఇలా వచ్చిన నీటిని మాత్రమే వినియోగించాల్సి ఉంది.

నాణ్యతా ప్రమాణాలేవి?....

నీటి వినియోగంతో లాభార్జిస్తున్న ఆర్‌వో ప్లాంట్‌లలో నాణ్యత ప్రమాణాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. సరైన ప్రమాణాలు పాటించని ఆర్‌వో ప్లాంట్‌ల నీరు తాగినవారు జలుబు, తుమ్ములు, కీళ్ళ నొప్పులకు గురవుతున్నారు. ఆర్వోప్లాంట్లలో ప్రతి నెల ఫిల్టర్ సెట్‌లు మార్చాల్సి ఉంది. నీటి శుద్ధికి వాడే ఆలమ్ (పటికలాంటి ఘన పదార్థం), క్లోరిన్ నిర్దిష్ట పరిమాణాల్లో వాడాలి. దీనికి అనుభవజ్ఞులైన నిపుణులు ఉండాలి. ఆర్వో ప్లాంట్‌లలో టెక్నిషియన్ లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతుంది. ఆర్వో ప్లాంట్‌లలో నాణ్యత కలిగిన యంత్రాలు, ల్యాబ్ టెక్నిషియన్లు, మైక్రో బయాలజిస్టు తప్పనిసరిగా ఉండాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఐఎస్ఐ లైసెన్సు పొందిన ప్లాంట్లను బీఐఎస్ నిపుణులు నీటి నమూనాలు సేకరించి 60 రకాల పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ పరీక్షల్లో నీటి ప్రమాణాలు ఉన్నట్లుగా స్పష్టమైతేనే ఆ నీటిని విక్రయించాల్సి ఉంటుంది. ఆ పరీక్షలేవి గుడివాడలో చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారలు ఆర్‌వో ప్లాంట్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

దళితవాడల రోడ్లకు మోక్షం లభించేనా?

బురదకయ్యగా మారిన పెదముత్తేవి దళితవాడవద్ద ప్రధాన రహదారి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ప్రధాన రహదారులే కాకుండా పూర్తిగా శిథిలమై ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. వీటిపై కూడా అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించ(లే)కపోవడంతో దళిత వాడవాసులే కాకుండా ఆయా ప్రాంతాల రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఖరీఫ్ ప్రారంభమై నెలరోజులు దాటడంతో వరి నాట్లసాగుపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గతవారం పది రోజులుగా ఎలా తేడా వర్షాలు కురవడంతో రహదారులు ఛిద్రంగా మారాయి. అదేవిధంగా బురద కయ్యలుగా కూడా తయారైనాయి. అంతేకాకుండా భారీ గోతులతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. అయితే ఇటీవల పామర్రు నుంచి చల్లపల్లి జి సి హెచ్ కె రోడ్డు పై దృష్టి సారించిన ఆర్ అండ్.బి అధికారులు, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ వీటిని పట్టించుకోకపోవడంతో పలువురు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మొవ్వ నుంచి మూలపాలెం, కొండవరం, పెదముత్తేవి మీదుగా కోసూరు వెళ్లే రహదారి మరి అధ్వానంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఈ రహదారి పనులు పలు సాంకేతిక కారణాల వలన నేటికీ పూర్తికాలేదు. దీంతో పెదముతేమి కొండవరం మధ్యలో గోతులమయంగా మారింది. కూతురు నుంచి కాజ వరకు రహదారి దెబ్బతింది. కాజగ్రామంలో వర్షం వస్తే ప్రధాన రహదారిపై దరిదాపు ఫర్లాంగుమేర అడుగులోతు నీరు నిలబడుతోంది. ఇదే పరిస్థితి చినముత్తేవి, కారకంపాడు, పెదపూడి, కూచిపూడి, బార్లపూడి గ్రామాలలో కూడా కనబడుతుంది. కూచిపూడి నుంచిపెదసనగల్లు వెళ్లే రహదారి గురించి చెప్పనవసరం లేదు. వర్షాలు వస్తే మోకాల్లోతునీరు, వర్షాలు లేకపోతే భారీగా పడిన గోతులతో అది వాహనదారులు ఇటు పాదచారులు సైతం బాధపడాల్సిందే. పూర్వం జిల్లా పరిషత్తు అధీనంలోఉండే ఈ రహదారి గత ప్రభుత్వ హయాంలో రోడ్లు భవనాల శాఖకు బదిలీ అయింది. అప్పటికే ఇది దెబ్బతిని ఉండగా ఈ రహదారికి రెండు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. అయితే దీనినే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన నందమూరి తారక రామారావు స్వగ్రామం నిమ్మకూరు ప్రాంతానికి తరలించినట్లు ప్రచారం జోరుగా సాగింది. ప్రస్తుతం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో కూడా ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టించిన దాఖలాలు భూతద్దం పెట్టిన వెతికినా కాన రావటం లేదు. దీనితో ఈ రహదారి నాలుగేళ్ల కాలంలో మరింత శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రధాన సమస్య అయిన రహదారులపై దృష్టి సారించి రాకపోకలకు ఇబ్బందులు తొలగించాలని ఆకాంక్షించారు.

రాక్షస పాలనను అంతమొందించాలి : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను అంతమొందిస్తేనే రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి జరుగుతాయని, మాజీ మంత్రికొల్లు రవీంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర కార్యక్రమం శనివారం రాత్రి అవనిగడ్డకు విచ్చేసి సందర్భంగా రాజీవ్ చౌక్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రవీంద్ర పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని, అన్ని వ్యవస్థలను విధ్వాంసం చేయడంతో పాటు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాధ కరంగా ఆయన విధానాలను కొనసాగిస్తున్నారని జిల్లాలోని మంత్రులు, ఎం.ఎల్.ఏ లు జిల్లా భవిష్యత్తును సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి కాళ్ళ ముందు తాకట్టు పెట్టారన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సహజ వనరుల దోపిడీ భారీగా జరుగుతుందని శ్రీకాకుళంలో ఇసుక, బుసుక దోపిడీ చెప్పలేని విధంగా ఉందని ఆ ప్రాంతాన్ని సందర్శిస్తే ఇసుక కొండలు దర్శనం ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య పేట మాజీ ఎం.ఎల్.ఏ శ్రీరామ్ తాతయ్య, పామర్రు టిడిపి ఇన్‌చార్జ్ వర్ల కుమార రాజాచ మాజీ ఉపసభాపతి భూరగడ్డ వేదవ్యాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగనాధరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు స్వాగతం పలికారు.

30న కృష్ణా జిల్లా స్విమ్మింగ్ సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్: కృష్ణాజిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నిక ఈ నెల 30వ తేదీన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని అసోసియేషన్ ప్రతినిధి పి.బాల మురళీకృష్ణ తెలిపారు. జాతీయ క్రీడా నియమావళి నియమ నిబంధనల ప్రకారం కృష్ణాజిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. హైకోర్టు అడ్వకేట్ కె.స్టాలిన్ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారన్నారు. 15వ తేదీ ఉదయం 11 గంటల నుండి 18వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 21వ తేదీ నామినేషన్ల పరిశీలన, 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు వెసులుబాటు ఉంటుందని ఎన్నికల అధికారి కె.స్టాలిన్ వెల్లడించారు. 30వ తేదీ ఎన్నికలు, ఫలితాల ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-కూచిపూడి : సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందాలన్నదే ఆయనధ్యేయమని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఆయన ఆటుఅధికారులు ఇటు ప్రజాప్రతినిధులతో కలసి ఆదివారం కాజగ్రామంలోని 5, 6 వార్డులలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. కులం, మతంలతో సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చూసుకుంటూ సుపరిపాలన అందించడంలో పలువురికి ఆదర్శంగా నిలిచిన ఘనత జగనన్నకే దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు అందిస్తున్న పథకాలపై వివరిస్తూ వారి నేసిన చీరలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడాలి భవాని, ఉప సర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి పేకేటి వెంకటలక్ష్మి, పి ఆర్ ఏ ఈ బి రామారావు, హౌసింగ్ ఏఈ భాస్కరరావు, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఏడిబిఎల్ ప్రసాద్, వీఆర్వో పాల్గొన్నారు.

పేదవాడు లేని రాష్ట్ర నిర్మాణమే ధ్యేయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్ర రాష్ట్రన్ని అభివృద్ధిని చేసి, ప్రతి ఒక్క పేదవాడు, ధనికులుగా తయారు చేయడమే చంద్రబాబు లక్ష్యమని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం మచిలీపట్నం నియోజకవర్గంలో, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథం బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర బాపట్ల నియోజకవర్గంలో మొదలుకొని 24 నియోజకవర్గాలు పూర్తి చేసుకుంది.అప్పులు చేసి ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఇక సీఎం పదవి నుండి చిత్తగించేలా ప్రతి ఒక్కరు నడుము బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వమేనని, తెలుగుదేశం లోనే ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి పట్టినటువంటి దరిద్రం జగన్‌రెడ్డి మన భవిష్యత్తును అయోమయంగా తయారు చేశాడని, కులాల మధ్య చిచ్చులు పెట్టి, మాస్క్ అడిగిన పాపానికి దళితుడైన డాక్టర్ సుధాకర్ ని పిచ్చివాడిని చేసి నడిరోడ్డుపై బట్టలు విప్పించి ఆయన చావుకి కారణమయ్యాడని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నట్టే రఘురాం, మండల బుద్ధ ప్రసాద్, బుర్ర గడ్డ వేదవ్యాస్, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, గోపు సత్యనారాయణ, బాబా ప్రసాద్, బచ్చుల బోసు పాల్గొన్నారు.

చెన్నూరు ఇన్‌ఛార్జిగా వీరాంజనేయులు

విశాలాంధ్ర-పెడన: పెడన మండల చెన్నూరు గ్రామ పంచాయతీ ఇన్చార్జిగా గుడి సేవ బాల వెంకట వీరాంజనేయులు నియమితులయ్యారు. మండల ప్రజా ప్రతినిధులు మరియు నాయకుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకున్న ధర్మిలా మంత్రి జోగి రమేష్ ఆదివారం గుడిసేవ బాల వెంకట వీరాంజనేయులను చెన్నూరు గ్రామపంచాయతీ ఇన్చార్జిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీరాంజనేయులు మాట్లాడుతూ తనను పంచాయతీ ఇన్చార్జిగా నియమించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి నాయుడు , జిల్లా కార్యదర్శి బుంగ.శ్రీనివాసరావు, రక్కిసు వెంకట్రామయ్య, చెన్నూరు లక్ష్మణ, యర్రం శెట్టి సాంబయ్య పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనే కుసుమ ధర్మన్నకు నిజమైన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : దార్శనికతతో కవితలు అల్లగలిగిన కవి చిరకాలం మనగలుగుతాడని, స్వాతంత్రం మునుపే మాకొద్దు ఈ నల్లదొరతనం అంటూ భవిష్యత్తు గూర్చి తెలుపుతూ దళితులు సమాజంలో అందరిలో అందరివారిగా మనగలిగిననాడే నిజమైన స్వాతంత్ర్యం అని యోచించి అనేక సాహితీ ప్రక్రియల ద్వారా సామాజిక చైతన్యానికి పూనుకున్న ప్రముఖ కవి కుసుమ ధర్మన్న అని, సమ సమాజ నిర్మాణానికి కృషి చేయటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని ప్రముఖ ఆధ్యాత్మిక, ధార్మిక,సామాజిక వేత్త వేముల హజరత్తయ్యగుప్త అన్నారు. ఆదివారం ఠాగూర్ స్మారక గ్రంథాలయం హాలులో కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా హజరత్తయ్య గుప్త మాట్లాడుతూ సాహితీవేత్త ధర్మన్న పేరిట అవార్డుని మరో సాహితీవేత్త,కవి,రచయిత కలిమిశ్రీ కి ప్రదానం చేయటం ఎంతో సముచితమన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

విశాలాంధ్ర-పెదపారుపూడి : వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పెదపారుపూడి స్టేషన్ ఎస్ఐ పి. నాగ కళ్యాణి ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పెదపారుపూడి నాలుగు రోడ్ల కూడలిలో పోలీస్ సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ప్రమాదాల నివారణపై ఎస్ఐ, సిబ్బంది సూచన చేశారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావటంతో ఆటోలలో అధిక సంఖ్యలో కూలీలను తరలించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులకు సూచించారు. వాహనాలు నడిపే వ్యక్తులు లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ఉండరాదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పి.సత్యనారాయణ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడే ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సోమవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీనివాస ప్రథమ చికిత్సా కేంద్రం డాక్టర్ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7 వ వార్డులోని శ్రీనివాస ప్రథమ చికిత్సా కేంద్రంలో ఛాయ్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేవలం 250 రూపాయలతో థైరాయిడ్ టెస్ట్ జరుగుతుందని ఈ అవకాశాన్ని దివిసీమ ప్రజలు వినియోగించుకోవాలన్నారు. థైరాయిడ్ యొక్క లక్షణాలను ఆయన వివరించారు.

ఫారం G

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము

M/s.శ్రీవెన్ ఇన్‌ఫోకామ్ లిమిటెడ్

హైదరాబాద్ నందు IT సర్వీసెస్‌ను ఆపరేటింగ్ చేస్తున్నది

ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద

సంబంధిత వివరములు

1.	కార్పొరేట్ డెటార్ యొక్క పేరు వారి PAN/CIN/LLP No.	M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ U72200TG2001PLC038202
2.	రిజిష్టర్డ్ ఆఫీస్ యొక్క చిరునామా	ఫ్లాట్ నెం.201, హెచ్.నెం. 7-1-396/2/10/1/201, శ్రీ వెంకట్ రెసిడెన్సీ బికె గూడ, హైదరాబాద్-500018
3.	వెబ్‌సైట్ యొక్క URL	www.sreeveninfo.com
4.	స్థిరాస్తులలో ఎక్కువభాగం ఉన్న స్థలం వివరాలు	హైదరాబాద్
5.	ప్రధాన ఉత్పత్తులు / సర్వీసుల ఇన్‌స్టాల్‌చేయబడిన సామర్థ్యం	వర్తించవు
6.	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించబడిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం / విలువ	వర్తించవు
7.	ఉద్యోగులు / కార్మికుల సంఖ్య	లేవు
8.	రెండు సంవత్సరాలుగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూల్స్‌తో) రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్‌ల సంబంధిత తేదీలతో సహా మరిన్ని వివరాలు:	ip.sreeveninfocom@gmail.com కు ఇమెయిల్ పంపడం ద్వారా పొందవచ్చు
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2)(h) క్రింద రిజల్యూషన్ దరఖాస్తుదారుకు కావలసిన అర్హతలు	ip.sreeveninfocom@gmail.com కు ఇమెయిల్ పంపడం ద్వారా పొందవచ్చు
10.	ఆసక్తి వ్యక్తీకరణను స్వీకరించడానికి చివరి తేది	1 ఆగస్ట్ 2023
11.	కాబోయే రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేదీ	11 ఆగస్ట్ 2023
12.	ప్రొవిజనల్ జాబితాపై అభ్యంతరాల సమర్పణకు చివరి తేదీ	16 ఆగస్ట్ 2023
13.	EOIని సబ్మిట్ చేయడానికి ఇమెయిల్ అడ్రస్:	ip.sreeveninfocom@gmail.com

తేది : 17.07.2023
ప్రదేశం : హైదరాబాద్

సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
దివాలా పరిష్కార నిపుణులు
For శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్
IBBI/IPA-003/IP-N000161/2018-19/11952
Regd with IPA of ICAI AFA Valid upto 02-01-2024
ఫ్లాట్ నెం.107, మౌర్య టవర్స్, హెచ్.నెం.1-9-648,
అడిక్‌మెట్ రోడ్డు, విద్యానగర్, హైదరాబాద్-500 044

మణిపూర్‌లో దాడులు అరికట్టాలని శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై క్రైస్తవ సంస్థలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ ఆదివారం పట్టణ క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్‌కార్మెల్ మాత చర్చ్ వద్ద నుండి నెహ్రూ చౌక వరకు క్రైస్తవ విశ్వాసులు శాంతి ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ మణిపూర్లో శాంతి నెలకొనాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దమనకాండను అరికట్టాలని, ప్రజాస్వామ్య భారతదేశంలో క్రైస్తవులపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

గౌతమ్ లిటల్ చాంప్స్ క్లబ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): గౌతమ్ లిటల్ చాంప్స్ క్లబ్ ఆవిష్కరణ ఆవిష్కరణ జరిగింది. ఆదివారం జిల్లా వాక ర్స్ క్లబ్ రెండవ కేబినెట్ సమావేశంలో బి ఆర్ టి ఎస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన క్లబ్ గౌతమ్ లిటిల్ చాంప్స్ క్లబ్ ఆవిష్కరణ చేశారు. అంతర్జాతీయ క్లబ్‌లో తొలి చిల్డ్రన్ క్లబ్ గా ఖ్యాతి పొందిందని జిల్లా వా కర్స్ గవర్నర్ డీవీఎస్ రామలింగరాజు అన్నారు. తొలి సారి గా స్టూడెంట్ క్లబ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ,క్లబ్‌ను పరిచయం చేసిన బి ఆర్ టి ఎస్ క్లబ్ అధ్యక్షులు వాకర్స్ గుర్రం ఏడు కొండలు, కార్యదర్శి కొండాయ గుంట రాము,కోశాధికారి డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ లను అభినందించారు,ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రావి కృష్ణా రావు,జిల్లా కేబినెట్ కార్యదర్శి పి వి డి ప్రసాద్, కోశాధికారి సాయి బాబు నూతన గౌతమ్ లిటిల్ చాంప్స్ క్లబ్ ను అభినందించారు.

ఎదురుమొండి దీవుల అభివృద్ధికి కృషి : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-నాగాయలంక : అభివృద్ధికి దూరంగా ఉన్న ఎదురుమొండి దీవుల అభివృద్ధికి సమగ్ర కృషి చేస్తామని మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఆదివారం ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుతో కలసి నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లో పర్యటించారు. రైతుల, మత్స్యకారుల సమస్యలు పరిశీలించారు. ఎదురుమొండిలో రూ.75 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలు కం తుఫాన్ షెల్టర్ నిర్మిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. కమ్యూనిటీ హాలు కం తుఫాన్ షెల్టర్ నిర్మాణంకు కేంద్రప్రభుత్వం నుండి నిధులు కూడా మంజూరైనట్లు త్వరలో శంఖుస్థాపన కూడా జరగనున్నట్లు స్పష్టం చేశారు. చేపల వేటకు అవసరమైన బోట్లు, షెడ్లు, ఐస్ బాక్సులు త్వరలో అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): నగరంలోని దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నగరంలోని రాన్యూ రాజరాజేశ్వరి పేటలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించినట్లు దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సురేష్కుమార్ తెలిపారు. ఈ వైద్యశిభిరంలో 326 మందికి బిపి, షుగర్, బ్లడ్ గ్రూప్, ఈసీజీ టెస్టు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులను ఇచ్చనట్లు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి వారి కుటుంబ సభ్యులకు హాస్పిటల్ నందు ఓపీ ని ఉచితంగా అందుబాటులో ఉంటుందని, మిగిలిన పరీక్షలపై 50 శాతం రాయితీని అందిస్తామని వివరించారు. ఈ వైద్యశిభిరాన్ని డాక్టర్ బొల్లా హాసిని, డాక్టర్ వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.

ముంపు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన చైర్‌పర్సన్

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ పెడన పట్టణం 11వ వార్డులో వర్షంతో ముంపునకు గురైన ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించారు. ప్రొక్లైన్‌తో నీటిని బయటకు పంపించేందుకు బోధిని తొవ్వించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు సచివాలయ ఇన్చార్జ్ కన్వీనర్ ముత్యాల మురళి, ఎస్ మధు, రాఘవులు, జి సామ్యూల్, పి ఆంజనేయులు , మేరీ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

210 దేశాల్లో లయన్స్ సేవలు

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రపంచ వ్యాప్తంగా 210 దేశాల్లో లయన్సుబ్ సేవలు అందిస్తోందని లయన్ల క్లబ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ లింగం శివశంకర్ అన్నారు. చల్లపల్లి వీఆర్ కె.నగర్ లయన్ల క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం స్థానిక లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటర్ లో జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మోపిదేవి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా రాయపాటి రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రముఖులు మిరియాల వెంకటేశ్వరరావు, కంకణాల శ్రీనివాసరావు, గద్దె శేషగిరి, వైపీసీ.ప్రసాద్, సిహెచ్.శ్రీనివాసరెడ్డి, పిఎన్. విజయ బాబు, ఎస్.రామసత్య కిషోర్లు పాల్గొని ప్రసంగించారు. మాజీ అధ్యక్ష, కార్యదర్శులు ఏఎల్ఆర్ఆకె.ప్రసాద్, నర్రా సాయిబాబు, ముమ్మనేని నాని, కొల్లిపర మధు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి అడ్డదారి!

- ఇంద్రకీలాద్రిపైకి అడ్డదారిని కనుగొన్న దేవస్థానం సిబ్బంది, ఆటోవాలాలు
- ఈ అడ్డదారిలో ఆటోవాలాలు తీసుకొచ్చినవారిని లిఫ్ట్‌లో కొండపైకి పంపిస్తున్న సిబ్బంది
- టికెట్ లేకుండానే వీఐపీ తరహాలో అమ్మవారి దర్శనం
- ఈ అడ్డదారి నుంచి ప్రసాదాల వంటివి కూడా తరలిస్తారని ప్రచారం
- అయినా పట్టించుకోని దుర్గగుడి ఉన్నతాధికారులు

అడ్డదారిలో భక్తులను తరలిస్తున్న దృశ్యం, విక్రయాల దృశ్యం

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : కొందరు ఆటోవాలాలు, కొద్దిమంది దుర్గగుడి సిబ్బంది కలిసి కనకదుర్గమ్మ దర్శనానికి అడ్డదారిని కనుగొన్నారు. ఆటో కిరాయికి అదనంగా ఒక్కొక్కరి నుంచి రూ.50 నుంచి రూ.100 వరకు వసూలు చేసి ఆటోవాలాలు ఈ అడ్డదారి ద్వారా తీసుకువచ్చిన భక్తులను దేవస్థానం సిబ్బంది నేరుగా మహామండపం వద్ద లిఫ్ట్‌లో కొండపైకి తీసుకువెళుతున్నట్లు తెలిసింది. ఎటువంటి టికెట్ లేకుండానే వీఐపీ దర్శనం చేయిస్తున్నట్లు సమాచారం. ఆటోవాలాలు అదనంగా వసూలు చేసిన డబ్బులను దేవస్థానం సిబ్బందికి కొంత ముట్టజెబుతున్నట్లు తెలిసింది. ఇలా నిత్యం పదుల సంఖ్యలో భక్తులను ఆటోవాలాలు అడ్డదారిలో దర్శనానికి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకునేందుకు నిత్యం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాది మంది వస్తుంటారు. వారంతా జాతీయ రహదారి వైపు ఘాట్ రోడ్డు మీదుగా, అర్జునవీధి నుంచి మహామండపంలోని మెట్ల మార్గం ద్వారా కొండపైకి వెళతారు. ప్రత్యేక పూజల కోసం టికెట్లు కొనుగోలు చేసినవారు, వీఐపీలను మహామండపంలోని లిఫ్ట్‌ల ద్వారా సిబ్బంది పంపిస్తారు. టికెట్ లేనివారిని లిఫ్ట్‌లోకి అనుమతించరు. అయితే, ఇంద్రకీలాద్రిపైకి వెళ్లేందుకు ఇక్కడ మరో కొత్త మార్గం కూడా ఉందని కొందరు సిబ్బంది, ఆటోవాలాలకు మాత్రమే తెలుసు. అది బ్రాహ్మణ వీధి నుంచి కెనాల్ రోడ్డువైపు వెళ్లేదారిలో సరిగ్గా ఇంద్రకీలాద్రి మహామండపం వద్దకు చేరుకునే ఒక వీధి ఉంటుంది. ఆ వీధి ఎదురుగా దేవస్థానం నిర్మించిన ప్రహరీ కూడా కొంత మేరకు తొలగించి ఉంటుంది. వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన భక్తులు కాలినకన ఈ మార్గం ద్వారా మహామండపం వద్దకు వెళ్లి మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకుంటారు. ఈ దారిని కొందరు దేవస్థాన సిబ్బంది, ఆటోవాలాలు కలిసి తమ అక్రమ సంపాదనకు మార్గంగా మలుచుకున్నారు. ఇద్దరు, ముగ్గురు దేవస్థానం సిబ్బంది, కొందరు ఆటోవాలాలతో ముందుగానే మాట్లాడుకుని వారు తీసుకువచ్చిన భక్తులను నేరుగా లిఫ్ట్‌లో దర్శనానికి పంపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తులు ఇచ్చే డబ్బులను బట్టి వీఐపీ దర్శనం, ఆశీర్వచనాలు కూడా చేయించి ప్రసాదాలు సైతం అందిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఈ అడ్డదారి ద్వారా ప్రసాదాలు వంటివి కొందరు అడ్డగోలుగా తరలిస్తున్నారని, అయినా పట్టించుకునే నాథుడే లేడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఈ అడ్డదారి వద్ద ఒకరిద్దరూ అనధికారికంగా కొబ్బరికాయలు, పూజాసామగ్రి వంటివి విక్రయిస్తున్నారు. దీనివల్ల లక్షల రూపాయలు అద్దెలు చెల్లిస్తున్న తమకన్నా వారి పరిస్థితే బాగుందని పలువురు షాపుల నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అడ్డదారిని మూసివేయాలని, దేవస్థాన ఆదాయానికి గొండికొడుతున్న చర్యలను అరికట్టాలని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

గుండెపోటుతో వీఆర్వో ప్రతాప్ మృతి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం వీఆర్వోగా పని చేస్తున్న మాతంగి ప్రతాప్‌కుమార్ (29) గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. మండలంలోని పెనుగొలను గ్రామానికి చెందిన ప్రతాప్ గంపలగూడెం లో గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్నారు. ఆయన మృతదేహాన్ని రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు ,వివిధ పార్టీల నాయకులు సందర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పార్టీ బలోపేతానికి అప్పారావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-విజయవాడ : కమ్యూనిస్టు పార్టీ బలోపతానికి వీపీ అప్పారావు చేసిన సేవలు మరువలేనివి సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ ఒకటో డివిజన్ మాజీ కార్యదర్శి వీపీ అప్పారావు ప్రథమ వర్ధంతి స్థానిక లెనిన్‌నగర్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరానికి వలస వచ్చిన వారికి అండగా నిలిచి వారికి నివాసాలు కల్పించటానికి అప్పారావు కృషి చేశారని గుర్తు చేశారు. కాల్వగట్ల మీద నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి కమ్యూనిస్టు సహకారంతో మౌలిక సదుపాయాలు కల్పించటంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. ముందుగా అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, కార్యవర్గ సభ్యుడు కొడాలి ఆనందరావు, దోనేపూడి సూరిబాబు, 5వ డివిజన్ కార్యదర్శి కొండేటి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయి కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు ఐయితా ఐ.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం కు ఆదివారం తెల్లవారు జామునుండి అమ్మ వారి భక్తులు వివిధ వాహనాలల్లో ఆలయానికి చేరుకొని మున్నేటిలో తల స్నా న్నాలు ఆసరించి పాల పొంగళ్ళు పొంగించు కొన్ని పిల్లా పాపలతో అమ్మ వారిని దర్శిం చుకొని వారి మొక్కులు తీర్చు కున్నారు.భక్తులతో ఆలయం కిటకిట లాడింది.వచ్చిన భక్తులకు ఎలాం టి ఇబ్బందులు రాకుండా ఆలయ కార్యనిర్వాహణాధి రమేష్‌నాయుడు, ఆలయ చైర్మన్ ఇంజం చెన్న కేశవరావులు పర్యవేక్షణ చేశారు. ఆదివారం కావడం తో గ్రామం లోకి వేలసంఖ్యలో వాహనాలు రావడంతో స్థానిక ఎస్ ఐ. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

టిప్పర్ కింద పడి ఇద్దరు విద్యార్థులు మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ప్రమాదం ఏ మూలన నుంచి వస్తుందో చెప్పలేని పరిస్థితి. టిప్పర్ రూపంలో వచ్చిన ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటన విజయవాడ పాయకాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సింగ్‌నగర్‌కు చెందిన కొత్తపల్లి జగదిత్యా(16), గుంజపు వినీత్(16) ఇద్దరు స్నేహితులు విజయవాడ బందరురోడ్డులోని ఓ ప్రైవేట్ కళాశాలలో వీరు ఇంటర్ మొదటి సంవత్సరం చదుతున్నారు. కొత్తగా కొనుగోలు చేసిన ఎఫ్-జడ్ బైక్‌పై ఇద్దరు స్నేహితులు పాతపాడులో కొత్తగా నిర్మాణం జరుగుతున్న హైవే రోడ్డులోకి వెళ్లారు. యూటర్న్ తీసుకునే సమయంలో టిప్పర్ టైర్ల కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటన విద్యార్థుల రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కులు తీర్చుకునేందుకు వస్తే..రూ.20వేలు లాక్కున్నారు

- పోలీసుల అదుపులో నలుగురు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: మొక్కులు తీర్చుకునేందుకు వస్తే రూ.20వేలు లాక్కున్న ఘటన ఆదివారం మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జక్కంపూడి వైఎస్సార్ కాలనీకి చెందిన ఓ మహిళా అతని బావ ఇద్దరు కలిసి ఆటోలో మొక్కు తీర్చుకునేందుకు గుణదలలోని మేరీ మాత మందిరానికి వచ్చారు. మొక్కు తీర్చుకున్న అనంతరం మందిరం ఎదురుగా రోడ్డు పై ఆటోలో కూర్చుని భోజనం చేస్తున్న సమయంలో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు వారిని డబ్బులు డిమాండ్ చేశారు. వారిని బెదిరించి రూ.20వేలు లాక్కున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.

ఆటో బోల్తా

విశాలాంధ్ర-వీరులపాడు: మితిమీరిన వేగంతో జగన్నాథపురం మూలమలుపు వద్ద ఆటో బోల్తాపడ్డ ఘటనలో పలువురు గాయాల పాలయ్యారు. విజయవాడకు చెందిన నలుగురు సీఎస్టీ ఆటోలో ఎర్రుపాలెం నుండి విజయవాడకు వెళుతుండగా మద్యం మత్తులో జగన్నాథపురం గ్రామ శివారు లో మలుపు వద్ద అతివేగంగా వెళుతూ అదుపుతప్పి రెండుసార్లు బోల్తా పడుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నది. ఈ ఘటనలో వాహనంలో ఉన్న నలుగురికి, ద్విచక్ర వాహనంపై వస్తున్న ఒకరు గాయాల పాలయ్యారు. గాయాలు పాలైన క్షతగాత్రులను 108 వాహనంలో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా ఎన్‌ఎస్‌ఎం పబ్లిక్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ రన్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక ఎన్.ఎస్.ఎం.పబ్లిక్ స్కూల్ ఈ సంవత్సరం స్వర్ణోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఎన్.ఎస్.ఎం.పబ్లిక్ స్కూల్ గోల్డెన్ రన్ పేరిట ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ఎన్.ఎస్.ఎం.పబ్లిక్ స్కూల్ వరకు నిర్వహించిన గోల్డెన్ రన్ కు విశేష స్పందన లభించింది. 1974 వ సంవత్సరం నుండి నేటి వరకు పాఠశాలలో చదువుకున్న పూర్వ, ప్రస్తుత విద్యార్థులు సుమారు 1500 మంది ఈ రన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉ దయం 6:30 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఈ రన్ జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి ఎన్.ఎస్.ఎం. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి, పూర్వవిద్యార్థులు గోల్డెన్ జూబ్లీ లోగోను ఆవిష్కరించి, ఈ సంవత్సరము నిర్వహించబోయే కార్యక్రమాలను తెలియజేశారు. దీనిలో భాగంగా ఆగష్టు 6వ తేదీన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి మెడికల్ క్యాంపును, సెప్టెంబరు 5వ తేదీ గురుపూజోత్సవం నాడు పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సన్మాన కార్యక్రమము, అక్టోబరు 8వ తేదీన స్పోర్ట్స్ మీట్, నవంబరు 5వ తేదీన 'ఫెట్ (ఫుడ్ అండ్ ఫన్) కార్యక్రమము, డిశంబర్ 21, 22 తేదీలలో పాఠశాల వార్షికోత్సవములను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్యాలు, గేయఆలాపనలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ రన్లో పాల్గొన్నవారందరికీ మెడల్స్ మరియు సర్టిఫికేట్లు ముఖ్య అతిథి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి , కరస్పాండెంట్ బ్రదర్ మౌంట్ ఫోర్ట్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ బాలారెడ్డి పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నందిగామ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర-నందిగామ : నందిగామ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకురాలు మాడుగుల నాగరత్నమ్మ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే హుటాహుటిన విజయవాడ ఆసుపత్రికి చేరు కున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. ఈ విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణ వార్తను జీర్ణించుకోలేకపోతు న్నామని మొండితోక సోదరులు అన్నారు.

విశ్రాంతి ఉపాధ్యాయుని దేవమని మృతి

విశాలాంధ్ర-గంపలగూడెం : విశ్రాంత ఉపాధ్యాయురాలు కొంగల. దేవమణి (70) ఆదివారం మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొంగల. మోజెస్ భార్య అయిన దేవమణి మండలంలోని అనేక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేశారు .మండలంలోని ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఆంధ్రుల భవిష్యత్తే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్రంలోని ఐదు కోట్ల ఆంధ్రులు భవిష్యత్తే టీడీపీ లక్ష్యమని ఆపార్టీ మహిళా విభాగం పార్లమెంట్ నియోజక వర్గం అధ్యక్షులు చెన్నుపాటి ఉషారాణి అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా తూర్పు నియోజక వర్గంలోని మొగలరాజపురం ప్రాంతాల్లో టీడీపీ మ్యానిఫెస్టో అంశాలపై మహిళలు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.15వేలు అందజేయటంతో పాటు ప్రతి మహిళకు ఏడాదికి 3 గ్యాస్ సిలెంటర్లు ఉచితంగా అందజేస్తారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించటం జరుగుతుందని, చదువుకునే ప్రతి బిడ్డకు ఒక్కోక్కరికీ రూ.15వేలు అందజేస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి ఉచితంగా నీటి కుళాయి ఇవ్వటంతో పాటు ప్రతి మహిళకు చంద్రబాబు అండగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రకుమారి, కళావతి, కళావతి, చిన్నతల్లి, జ్యోతి, షకీలా, సామ్రాజ్యం, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి : ఏసీపీ

విశాలాంధ్ర-విజయవాడ(క్రైమ్): గతాన్ని స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని విజయవాడ వెస్ట్ పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పాత నేరస్తులు, రౌడీషీటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉన్న గొడవలు, పాతకక్షలు మనస్సులో పెట్టుకొని తోటి స్నేహితులు, రక్త సంబంధీకులు ఇరుగు పొరుగు వారితో క్షణికావేశంలో ఘర్షణ పడటం తగదన్నారు. ఆవేశాన్ని అదుపులో పెట్టుకోగలిగితే ఎలాంటి అనర్థాలు రావని చెప్పా రు. ఇకనుంచి సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని సూచిం చారు. అందరితో కలిసి మెలిసి జివించాలని అన్నారు. మీలో మార్పు వస్తే మొదట మీ కుటుంబమే బాగుపడుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సిఐ సుబ్రమణ్యం, టాస్క్ ఫోర్స్ సిఐ ప్రభాకర్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక సూర్యారావుపేట సెక్షన్, సీతారామపురం సబ్ స్టేషన్‌లోని అన్ని 11కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తము విద్యుత్ సరఫరా సోమవారం ఉదయం 8 గంటల నుండి 10.00 గంటల వరకు నిలిపివేయబడునని ఏపీసీపీడీసీయల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీరు బి.వి.సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు :-

సూర్యారావుపేట ఫీడర్ పరిధిలో :- దుర్గాఅగ్రహారం కాలువగట్టు, సీతారామపురం వీఎంసీ డ్రైనేజీ, కొత్తవంతెన రోడ్, జనతా ప్రెస్ రోడ్, కాట్రగడ్డ వారి వీధి, అంకమ్మ తల్లి టెంపుల్ ఏరియా, దాసరి వారి వీధి, సూర్యనారాయణ వీధి, జడగం వారి వీధి, వేమూరి వారి వీధి, ఏలూరు రోడ్ ఆంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, డోర్నకల్ రోడ్ వీధిరాజు మేడ ఏరియా, గోపరాజు రామచంద్రరావు రోడ్.

సత్యసాయి ఫీడర్ పరిధిలో :- మల్లెల శ్రీరామమూర్తి వీధి, వీరమాచినేని రంగారావు వీధి, కొల్లిపర వారి వీధి, వారణాసి వారి వీధి. గీతామందిర్ ఫీడర్ పరిధిలో :- ఐనవోలు వారి వీధి, చాపరాల వారి వీధి, నెహ్రూ వీధి, కోటిలింగాల వారి వీధి, మేదర బజారు, గీతామందిర్ వీధి, చుట్టుగుంట కాలువ గట్టు ప్రాంతం, ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ రోడ్, కాకాని నగర్ అన్ని లైన్లు, రామా కార్పొరేషన్ వెనుక ప్రాంతం. మారుతీ నగర్ ఫీడర్ పరిధిలో :- సిమెంట్ రోడ్, కాకర్ల వారి వీధి, వీరయ్య వీధి, మాగంటి వారివీధి. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మద్యం మత్తులో వీరంగం

ఒకరికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మద్యం సేవించే సమయంలో తలెత్తిన చిన్నపాటి వివాదం చిలికిచిలికి ఇరువర్గాల ఘర్షణకు దారి తీసిన ఉదంతం శనివారం రాత్రి విస్సన్నపేటలో జరిగింది. విస్సన్నపేట అంబేడ్కర్ సెంటర్ వద్ద ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో స్థానిక శ్రీనివాసనగర్ ప్రాంతానికి చెందిన ఐదుగురు యువకులు మద్యం కొనుగోలు చేశారు. దుకాణానికి సమీపంలో సేవిస్తుండగా, అదే సమయంలో స్థానిక ఎస్సీవాడకు చెందిన మరికొందరు యువకులు మద్యం కొనుగోలు చేసి ఇక్కడే తాగారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం ప్రారంభమై, వివాదానికి దారి తీసింది. ఒకరిపై ఒకరు దాడులకు దిగగా, శ్రీనివాసనగర్‌కు చెందిన యువకుడు తీవ్రగాయాలకు గురయ్యారు. స్థానికుల సమాచారంతో బాధితుడిని వైద్యసేవల నిమిత్తం విజయవాడ తరలించారు. నిత్యం రద్దీగా ఉండే సెంటర్‌లో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు దిగటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు బస్సుల కోసం వేచి ఉండే సెంటర్‌లో ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటుపై గతంలో విమర్శలు వచ్చినా, అధికారులు మిన్నకుండటమే ఇందుకు కారణంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రద్దీ కూడలిలోని ప్రధాన రహదారిలో ఉన్న మద్యం దుకాణాన్ని మరో ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

అవార ప్రకృతి శిబిరం: చిన్నారుల కోలాహలం

విశాలాంధ్ర-విజయవాడ : వారధి దిగువ నీటి ఒడ్డున నదీప్రాంగణం ఆదివారం వేకువన వందలాది చిన్నారుల ఆట-పాట, పద్యపదనిస విన్యాసాలతో కనులపండువుగా తయారయింది. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ సంస్థ అవార ఆధ్వర్యంలో జరిగిన ప్రకృతి శిబిరం పిల్లలు, వారి తల్లితండ్రులతో కిక్కిరిసిపోయింది. నదీతీర శుచీకరణతో ఆరంభమైన క్రమం, ఇసుకతిన్నెల పరుగు, మాతృభాష అనురక్తి, దేశభక్తి గీతాలాపనతో సాగి, ఈతాభ్యాసం, జలక్రీడలతో ముగిసింది. ఈ సందర్భంగా విజ్ఞాన్ విశ్వ విద్యాలయ క్రీడాశిక్షకుడు ధనుంజయ్ పిల్లలతో మాట్లాడుతూ, ఏడేళ్లుగా ఇలాటి అవార ఆదివార శిబిరాలు అనేక బాల్య, యువవిజేతలను అందించిందని తెలపటానికి గర్వపడుతున్నట్లు చెప్పారు. ఈ వారం ఈత శిక్షణకు వచ్చిన ఒక చిన్నారి, జాతీయ స్కేటర్ విజేత తనూషను సత్కరించి, ఆమె తల్లిదండ్రులను ఘనంగా అభినందించారు. మహిళా-శిశు ఈత శిక్షకురాలు శకుంతలాదేవి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం ఏర్పాట్లు ఉపాధ్యాయులు షారన్, హనుమంతరావు, లైఫ్ గార్డ్ పంకజ్, స్విమ్మర్లు రాధిక, రాజా, సౌజన్య, మేఘన పాల్గొన్నారు. ప్రతి ఆదివారం నిరంతరంగా జరిగే ఈ "ప్రకృతిలో పిల్లల" శిబిరంలో పాల్గొన ఆసక్తిగల తల్లిదండ్రులు 9494126812 వాట్సప్ మెసేజ్ ద్వారా నమోదు చేసుకొవచ్చని నిర్వాహకులు ప్రకటించారు.

భిన్న వర్గాల ప్రజల ఆదరణ చూరగొన్న నారెడ్కో ప్రాపర్టీ షో

విశాలాంధ్ర -విజయవాడ లబ్బీపేట : నారెడ్కో ప్రాపర్టీ షో అన్ని వర్గాల ప్రజల ఆదరణను చూరగొనటం ముదావహమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం మనీష్ కుమార్ సింగ్ అన్నారు. నిర్మాణ రంగానికి సంబంధించిన అన్ని అంశాలను ఒకే వేదిక పైకి తీసుకు రావడంలో నేరెడ్కో ప్రతినిధులు సఫలం అయ్యారన్నారు. గత మూడు రోజులుగా నగరంలోని ఏ కన్వెన్షన్ సెంటర్ నిర్వహిస్తున్న జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి ప్రాపర్టీ షో ఆదివారం ముగిసింది. ముగింపు సమావేశంలో సింగ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన స్థిరాస్తి రంగం ఊపందుకోవటానికి సహకరించిందని తెలిపారు. నారెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్తేశ్వర రావు, పీవి కృష్ణ మాట్లాడుతూ దాదాపు నాలుగువేల ఐదు వందల మంది కొనుగోలు దారులు ఈ ప్రదర్శనను సందర్శించారన్నారు. నేరెడ్కో రాష్ట్ర కార్యదర్శి పరుచూరి కిరణ్, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, క్రెడాయ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు తదితరులు మాట్లాడుతూ మధ్యతరగతి మొదలు ఉన్నత వర్గాల వరకు అందరికీ అందుబాటు నిర్మాణాల సమాచారం ఇక్కడ అందించగలిగామన్నారు. టైటిల్ స్పాన్సరర్ గా వ్యవహరిస్తున్న ఎస్ఎల్వి బిల్డర్స్, డవలపర్స్ ఎండి శ్రీనివాస రాజు మాట్లాడుతూ కరోనా తరువాత నగరం వేదికగా ఏర్పాటు అయిన అతి పెద్ద ప్రాపర్టీ షో ఇదేనన్నారు. ప్రాపర్టీ షో చైర్మెన్ సందీప్ మండవ, నారెడ్కో ప్రతినిధులు వాసిరెడ్డి వంశీ కృష్ణ, సుధీర్, మద్దుల గణేష్ కుమార్, విజయ కుమార్ పాల్గొన్నారు.ఫోటో

కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లు, కులాలను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు అన్నారు. 6వ డివిజన్‌కు చెందిన కాపు సంఘం నాయకులు 50 మంది పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజక వర్గం టీడీపీ కార్యాలయంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గద్దెను కలిసి వైసీపీ అధికారలోకి వచ్చిన తరువాత వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీ.గంగాధర్, కాపు కార్పొరేషన్ సాధికార కమిటీ సభ్యులు వీ .కేశవ, రాజు, గౌరినాయుడు, శ్రీను, అప్పలనాయుడు, సురేష్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పిల్లల పుస్తక పఠనంలో తల్లిదండ్రులదే బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ : విద్యార్థి దశ నుండి పిల్లల్లో చైతన్యం, సమాజం పట్ల అవగాహన కల్గించడంలో పుస్తక పఠనం గ్రంథాలయాలకు వెళ్ళడంలో ఉపాధ్యాయుల కంటే ప్రధానంగా తల్లిదండ్రుల బాధ్యత ఎంతైనా ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ విశ్రాంత సంచాలకులు వాడ్రేవు చిన వీరభద్రుడు ఉద్ఘాటించారు. ఏపి గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో మరో గ్రంథాలయ ఉద్యమ మహాసభ ఆదివారం స్థానిక బెంజీసర్కిల్ సమీపంలో ఉన్న సర్వోత్తమ గ్రంథాలయంలో జరిగంది. ఏపి గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి రావి శారద మాట్లాడుతూ ఆంధ్రదేశంలో గ్రంథాలయ ఉద్యమ స్వరూపంతో పాటు గ్రంథాలయ సంఘం ఆవిర్భావ నేపథ్యం , పౌరులలో గ్రంథ ఆవశ్యకత వివరించారు. సభలో చావలి సుధాకర్ (ఓపీడీఆర్), కాసుల రవి కుమార్ (ఆంగ్ల అధ్యాపకులు వరంగల్), కొసరాజు సురేష్ (మంచి పుస్తకం), కృష్ణ (అభ్యాస విద్యాలయం), కొప్పర్తి రాంబాబు మోతుకూరి, అరుణ కుమార్ (అరసం), అరసవిల్లి కృష్ణ (విరసం) చలపాక ప్రకాష్ (రచయిత), దివికుమార్ (జనసాహితి), నారాయణం వేణు(ఏపీటీఎఫ్) మాల్యాద్రి (ప్రజా సైన్స్ వేదిక), జీ ఎస్ చలం (రచయిత), విశ్వేశ్వరరావు (శ్రీ శ్రీ ప్రింటర్స్), రెడ్డి రమణ (విజయనగరం) తదితరులు పాల్గొన్నారు.

SBFC | SMALL BUSINESS FINCREDIT

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్ గుర్తింపుసంఖ్య : యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తేదీ: 25 జూలై, 2023- ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.
వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎకౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎకౌంట్లకు చెందినవి.

ఒంగోలు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎఆర్ఎన్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పక్కన, కర్నూలు రోడ్డు, ఒంగోలు-523001
ఒంగోలు: AP00278896,AP00281906,AP00340310,AP00345723,AP00372782,AP00407480,AP00505143,AP00529591,AP00533555

విజయవాడ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డి.నం.59/ఎ, 10/1/5, 1వ అంతస్తు, చంద్రాలోక్ కాంప్లెక్స్, కాసా టీవీఎస్ పక్కన, స్టెల్లా కాలేజ్‌రోడ్డు, కె.పి.నగర్, విజయవాడ-520008.
విజయవాడ: AP00184616,AP00338401,AP00351987,AP00351988,AP00352224

భీమవరం బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నం.22-10-18/3, 1వ అంతస్తు, తటవర్తివారి వీధి, ఐడిబిఐ బ్యాంక్ ఎదుట, భీమవరం-534 201
భీమవరం: AP00136564,AP00169969,AP00190583,AP00196586,AP00247572,AP00293199,AP00301697,AP00302280,AP00310527,AP00327716, AP00335459, AP00341490,AP00366300,AP00392350,AP00415417,AP00431640,AP00513798,AP00524096,AP00531071,AP00531105,AP00532028

ఏలూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నం.23బి-593/1, సావిత్రి కాంప్లెక్స్,1వ అంతస్తు, ఈదరవారి వీధి, ఏక్సిస్ బ్యాంక్ పక్కన, ఆర్.ఆర్.పేట్, ఏలూరు-534 002.
ఏలూరు: AP00322573,AP00342924,AP00503732,AP00530808

రాజమండ్రి బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డి.నం.6-1-4, 2వ అంతస్తు, రంగాచారి వీధి, టి.నగర్, రాజమండ్రి-533 101
రాజమండ్రి: AP00010531,AP00211194,AP00307110,AP00409713,AP00424895,AP00510227

గుంటూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.6-10-27, శ్రీ నిలయం, స్వగృహ ఫుడ్స్, అరండల్‌పేట్, గుంటూరు.
గుంటూరు: AP00170220,AP00195897,AP00346087,AP00354511,AP00384037,AP00449014,AP00520813,AP00521380,AP00529706

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హక్కు కలిగియున్నది.